# సిందూర్ విజయోత్సవాలు



జవహర్‌నగర్‌లో మాజీ మేయర్...



జాతీయ జెండాతో ఎమ్మెల్యే..

**మేడ్చల్, న్యూస్‌టుడే:** పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా పాకిస్థాన్, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని ఉగ్రస్థావరాలపై చేపట్టిన ఆపరేషన్ సిందూర్ విజయవంతం కావడంతో మల్లారెడ్డి మహిళా కళాశాలలో గురువారం సంబరాలు చేశారు. ఎమ్మెల్యే మల్లారెడ్డి పాల్గొన్నారు. విద్యార్థులు జాతీయజెండాలతో జై జవాన్ నినాదాలు చేశారు.

**జవహర్‌నగర్:** ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న పాకిస్థాన్‌కు ప్రధాని నరేంద్ర మోదీ తగిన గుణపాఠం చెప్పారని జవహర్‌నగర్ మాజీ మేయర్ మేకల కావ్య అన్నారు. గురువారం ఆపరేషన్ సిందూర్ విజయవంతం కావడంతో జవహర్‌నగర్‌లో ప్రదర్శన నిర్వహించారు.

నవతెలంగాణ

## మల్లారెడ్డి మహిళా ఇంజినీరింగ్ కళాశాలలో

# ఆపరేషన్ సిందూర్ విజయోత్సవ వేడుకలు

- హాజరైన కళాశాల గౌరవ చైర్మన్, ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి

**నవతెలంగాణ- మేడ్చల్**

గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని మైసమ్మగూడ మల్లారెడ్డి మహిళా ఇంజినీరింగ్ కళాశాలలో గురువారం ఆపరేషన్ సిందూర్ విజయోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిలుగా కళాశాల గౌరవ చైర్మన్, ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి,ప్రిన్సిపాల్ డా.వై.మాధవీలత హాజరయ్యారు. ఈ సందర్భంగా కళాశాలలోని వివిధ అంతస్తులలో విద్యార్థులు జాతీయ జెండాలు చేత పట్టుకుని దేశభక్తి గేయాలు పెట్టుకొని జై జవాన్, భారత్ మాతాకీ జై అనే నినాదాలు చేస్తూ విజయా సంకేతంతో చూపిస్తూ సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆపరేషన్ సిందూర్ లో కీలకంగా వ్యవహరించిన ఇద్దరు మహిళా అధికారులు



సిగ్నల్స్ కార్ప్స్ కి చెందిన కల్నల్ సోఫియా ఖురేషి,వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్ లతోపాటు భారత సైన్యానికి అభినందనలు తెలిపారు. భారత సైన్యం పటిష్టమైన ప్రణాళిక రూపొందించుకుని పాకిస్తాన్‌లోని 9ఉగ్రవాద స్థావరాలపై నిర్దిష్ట దాడులు చేసినట్లు తెలియజేశారు. పాకిస్తాన్ ఎలాంటి ప్రతి చర్యలకు పాల్పడినా భారత సైన్యం తిప్పి కొట్టడానికి సిద్ధంగా ఉందన్నారు. కార్యక్రమంలో ఆపరేషన్ సిందూర్‌కు సంబంధించినా ముఖ్యాంశాలను విద్యార్థులకు వివరించారు.

సాక్షి

# ‘ఆపరేషన్ సిందూర్’ విజయోత్సవ ర్యాలీ

**జవహర్‌నగర్:** ఆపరేషన్ సిందూర్ పేరుతో ఉగ్ర స్థావరాలపై భారత సైన్యం తుద ముట్టించడం హర్షణీయమని మాజీ మేయర్ మేకల కావ్య అన్నారు. ఆపరేషన్ సిందూర్‌కు మద్దతుగా బీఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ మేయర్ కావ్య ఆధ్వర్యంలో గురువారం జవహర్‌నగర్ కార్పొరే షన్ పరిధిలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సం దర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రపంచ మానవాళి ఉగ్రవాదాన్ని సంహించదని, ఉగ్ర వాదం అంతం కావాల్సిందేనన్నారు. మాజీ కార్పొరేటర్లు లలితాయాదవ్, సంగీత, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కొండల్‌ముదిరాజ్, వర్కింగ్ ప్రెసిడెంట్ సుధాకర్‌చారి, సోషల్ మీడియా కన్వీ నర్ అహ్మద్‌పాషా, నాయకులు మహేష్, ఖాసీం, సిద్దులుయాదవ్, వెంకటేష్‌గౌడ్, శోభ, సంధ్య తదితరులున్నారు.



**జవహర్‌నగర్‌లో ర్యాలీ నిర్వహిస్తున్న మాజీ మేయర్ కావ్య, బీఆర్ఎస్ నేతలు**



**మల్లారెడ్డి కళాశాలలో జాతీయ జెండాలు ప్రదర్శిస్తున్న ఎమ్మెల్యే మల్లారెడ్డి, విద్యార్థులు**

### మల్లారెడ్డి మహిళా కళాశాలలో..

**మేడ్చల్:** ‘ఆపరేషన్ సిందూర్’ పేరుతో భారత సైన్యం పాకిస్తాన్ ఉగ్రమూకలను తుదముట్టించ డంతో మైసమ్మగూడలోని మల్లారెడ్డి మహిళా కళాశాలలో విద్యార్థులు, ఎమ్మెల్యే మల్లారెడ్డి విజ యోత్సవ సంబరాలు నిర్వహించుకున్నారు. మైస మ్మగూడలోని మల్లారెడ్డి మహిళా ఇంజినీరింగ్ కళాశాలలో భారత సైన్యం ప్రధానంగా మహిళా కల్నల్ సోఫియా ఖురేషి, వింగ్ కమాండర్ వ్యోమికాసింగ్‌లు నేతృత్వం వహించి చాకచక్యం గా పాక్‌లోని ఉగ్రవాదులు, ఉగ్రవాద స్థావరా లను నేలమట్టం చేసి, భారతసైన్యం సత్తా చూపా రన్నారు. విద్యార్థులు, ఎమ్మెల్యే మల్లారెడ్డి కళాశా లలో జాతీయ జెండాలను చేతబట్టి ఇండియన్ ఆర్మీ ‘హమ్ ఆప్‌కే సాత్ హై’.. అంటూ నినా దాలు చేశారు. కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ




విజయోత్సవ సంబురాల్లో పాల్గొన్న మాజీ మంత్రి మల్లారెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు

# ఉగ్రవాదం అంతం కావాల్సిందే

## ఆపరేషన్ సిందూర్‌కు మద్దతుగా ర్యాలీ

మేడ్చల్,/జవహర్‌నగర్ మే 8 : గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ మైసమ్మగూడలోని మల్లారెడ్డి మహిళా ఇంజినీరింగ్ కళాశాలలో ఆపరేషన్ సిందూర్ విజయోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. పాకిస్థాన్ ప్రేరేపిత ఉగ్రవాదులు కశ్మీర్‌కు వెళ్లిన పర్యాటకులను కాల్చి చంపడం దారుణమన్నారు. భారత మహిళల నుదుట సిందూరాన్ని తుడిపేసిన ఉగ్రమూకలపై జరిగిన దాడిలో కల్నల్ సోఫియా ఖురేషి, వింగ్ కమాండ్ వ్యోమికా సింగ్ నాయకత్వం వహించడం దేశానికే గర్వకారణమన్నారు. వారిని ప్రతి మహిళ స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా అధ్యాపకులు, విద్యార్థులు జాతీయ జెండాను చేత పట్టుకొని, దేశానికి, సైనికులకు అనుకూలంగా నినాదాలు చేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మాధవీలత, అధ్యాపకులు, వందలాది మంది విద్యార్థులు పాల్గొన్నారు.

### ఉగ్రవాదాన్ని సహించం..

ఉగ్ర స్థావరాలను భారత సైన్యం ఆపరేషన్ సిందూర్ పేరుతో తుద ముట్టించడం హర్షణీయమని, ప్రపంచ మానవాళి ఉగ్రవాదాన్ని సహించదని అంతం కావాల్సిందేనని మాజీ మేయర్ మేకల కావ్య అన్నారు. ఆపరేషన్ సిందూర్‌కు మద్దతుగా బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ మేయర్ కావ్య సమక్షంలో జవహర్‌నగర్ కార్పొరేషన్‌లో సీఎంఆర్ దవాఖాన నుంచి అంబేద్కర్ ప్రధాన చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు. మాజీ కార్పొరేటర్లు లలితాయాదవ్, సంగీత, బీఆర్ఎస్ అధ్యక్షుడు కొండల్, వర్కింగ్ ప్రెసిడెంట్ సుధాకర్‌చారి, సోషల్ మీడియా కన్వీనర్ అహ్మద్‌పాషా, నాయకులు మహేశ్, కాసీం, సిద్ధులు యాదవ్, వెంకటేశ్‌గౌడ్, శోభ, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

09/05/2025 | Medchal | Page : 1
Source : https://epaper.ntnews.com/